# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 319 | పేజీలు: 4 | వెల: 4/- | గురువారం ● 30, మే 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




4లో...

## ముమ్మరంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లు



## ఢిల్లీకి తాగునీటి కష్టాలు

- నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా
- ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,మే29 (నమస్తే ఉదయం):** దేశ రాజధాని ఢిల్లీలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తాజాగా బుధవారం అత్యంత స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏకంగా 52.3 డిగ్రీల సెల్సియస్ నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. దీంతో ఢిల్లీ అగ్నిగుండలా మారింది. బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. ఇదొక పెద్ద సమస్యగా ఉంటే.. తాజాగా మరో కొత్త సమస్య హస్తినను వెంటాడుతోంది. తాగునీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మొన్నటి దాకా బెంగళూరు నీటి సమస్యతో చాలా ఇక్కట్లు పడింది. ఇప్పుడు ఢిల్లీ వంతు వచ్చింది. ప్రజలు కనీస అవసరాలకు నీళ్లు లభించక ఇబ్బందులు మిగతా.. 2లో

## దశాబ్ది ఉత్సవాలపై ముమ్మర కసరత్తు



- తెలంగాణ గీతం, రాజముద్రపై చర్చలు
- సిఎం రేవంత్ నివాసంలో భట్టి తదితరుల సమాలోచన

**హైదరాబాద్,మే29(నమస్తే ఉదయం):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు దగ్గర పడుతున్న వేళ ఉత్సవాల నిర్వహణపై ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మరం చేసింది. అలాగే ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా సోనియాను సిఎం రేవంత్ ఆహ్వానించారు. మరోవైపు ముద్రను మార్చాలన్న నిర్ణయంతో పాటు, జజాతీయ గీతం కూడా రూపుదిద్దుకుంటోంది. ఈ క్రమంలో పనులు వేగవంతం చేశారు. తెలంగాణ గీతం, రాజముద్ర ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఈ క్రమంలో.. ముఖ్యమంత్రి నివాసానికి డిప్యూటీ సీఎం మిగతా.. 2లో



## నిబంధనల మేరకే అనుమతి

- సోమ్ డిస్టిలరీస్ కంపెనీ ఉత్పత్తులకు అనుమతి
- కొత్త మద్యం బ్రాండ్లపై ఎటువంటి దరఖాస్తులు రాలేదు
- మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి

**హైదరాబాద్,మే29(నమస్తే ఉదయం):** తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్లపై రాజకీయ దుమారం రేగింది.. కొత్త మద్యం బ్రాండ్లకు రేవంత్ సర్కార్ అనుమతులు ఇచ్చిందంటూ బీఆర్ఎస్ నేతలు పలు విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో.. సోమ్ డిస్టిలరీస్ కంపెనీకి అనుమతులు ఇవ్వడం, కొత్త మద్యం బ్రాండ్లపై వస్తున్న విమర్శలపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. నిబంధనల మేరకే సోమ్ డిస్టిలరీస్ కంపెనీ ఉత్పత్తులను తెలంగాణ బేవరేజెస్ కార్పోరేషన్‌కు సరఫరా చేసేందుకు మిగతా.. 2లో

## వికసిత భారత్..వికసిత బెంగాల్ కూడా ముఖ్యమే


- బెంగాల్లో బిజెపి అనూహ్యస్పందన లభిస్తోంది
- మళ్లీ కేంద్రంలో మోడీ ప్రభుత్వమే వస్తోంది
- చివరి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ వెల్లడి

**కోల్‌కతా,మే29 (నమస్తే ఉదయం):** పశ్చిమబెంగాల్ వ్యాప్తంగా ఈసారి కనీవినీ ఎరుగనంతగా బీజేపీకి ప్రజల మద్దతు కనిపిస్తోందని, ప్రజల ఆదరణ అనూహ్యంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మరోసారి మోదీ సర్కార్ వస్తుంది' అనే స్పష్టమైన సందేశాన్ని ప్రజలు ఇచ్చారని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మధురాపూర్ బుధవారంనాడు జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, కోల్‌కతాలో జరిపిన రోడ్‌షోలో ప్రజలు చూపిన ఆదరణ ఎన్నటికీ మరిచిపోనని చెప్పారు. "2024 ఎన్నికల్లో కోల్‌కతాలో మీతో పాల్గొంటున్న చివరి సమావేశం ఇది. ఇక్కడి నుంచి ఒడిశా, పంజాబ్ వెళ్తున్నాను. గురువారం సాయంత్రంతో ప్రచారం ముగుస్తుంది. ఇవాళ మీ నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే మీ ఆశీస్సులు నావెంటే ఉన్నాయని బలంగా నమ్ముతున్నాను' అని ప్రజలను ఉద్దేశించి మోదీ అన్నారు. 'వికసిత్ భారత్' దిశగా ఇండియా పయనం సాగిస్తోందని, అందుకోసం వికసిత్ బెంగాల్ చాలా కీలకమని చెప్పారు. ఇది సాధ్యం కావాలంటే ఇదే విజన్ ఉన్న ఎంపీలను గెలిపించుకోవాలని, తద్వారా తమకు ఆశీస్సులు అందించాలని ప్రధాని కోరారు. బుజ్జగింపు రాజకీయాల కోసం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగంపై దాడి చేస్తోందని ప్రధాని మండిపడ్డారు. ఓబీసీల హక్కులను ఊడలాక్కుని ముస్లింలకు రిజర్వేషన్ మిగతా.. 2లో



## సుమారు 1200 మంది ఫోన్లు ట్యాప్

- ప్రధానంగా ప్రతిపక్ష నేతలపై దృష్టి
- నేతలు, జడ్జిలు, స్థిరాస్థి వ్యాపారుల పోన్ల ట్యాప్
- వాంగ్మూలంలో పేర్కొన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు



**హైదరాబాద్,మే29 (నమస్తే ఉదయం):** సుమారు 1200 మంది ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు అంగీకరించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఆయన వాంగ్మూలంలో పేర్కొన్న కీలక విషయాలు బయటకు వచ్చాయి. ప్రధానంగా ప్రతిపక్ష నేతలపై నిఘా పెట్టామని, వారికి వెళ్లే డబ్బును అడ్డగించి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నేతలు, జడ్జిలు, స్థిరాస్తి వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు అంగీకరించారు. కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ సాఫ్ట్‌వేర్ సాయంతో ట్యాపింగ్‌కు పాల్పడినట్టు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ పర్యవేక్షణ కోసం మిగతా.. 2లో



## నేటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం

- సాయంత్రం కన్యాకుమారి చేరుకోనున్న ప్రధాని
- వివేకానంద రాక్‌పై ధ్యానముద్ర వహించనున్న మోడీ
- ప్రధాని రాకతో భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం

**కన్యాకుమారి,మే29(నమస్తే ఉదయం):** దేశవ్యాప్తంగా గురువారంతో ఎన్నికల ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఏడోదశ ఎన్నికలు జూన్ 1న జరుగనున్నాయి. ఇందులో ప్రధాని మోడీ పోటీ చేస్తున్న వారణాసి కూడా ఉంది. ఈ క్రమంలో ప్రచారం ముగిసిన వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ కన్యాకుమారిలో సేదదీరనున్నారు. మోడీ సందర్శనను పురస్కరించుకుని కన్యాకుమారిలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆయన భద్రత కోసం 2,000 మంది పోలీసులు, వివిధ భద్రతా ఏజెన్సీలతో మోహరించనున్నారు. స్వామి వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేసేందుకు ప్రధాని మోడీ గురువారం కన్యాకుమారి రానున్నారు. 2019లో కూడా ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం ప్రధాని మోడీ కేదార్‌నాథ్ గుహలో ధ్యానంలో కూర్చున్నారు. మే 30న లోక్‌సభ ఎన్నికల ప్రచారం పరిసమాప్తం అయిన సందర్భంగా ప్రధాని మోడీ వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేస్తారని బిజెపి నాయకులు తెలిపారు. మే 30 సాయంత్రం నుంచి జూన్ 1వ తేదీ సాయంత్రం వరకు ధ్యాన మండపం వద్ద 45 గంటల పాటు ధ్యానం చేస్తారని వారు తెలిపారు. ప్రఖ్యాత హిందూ ధర్మ ప్రచారకుడు, సాధువు స్వామి వివేకానంద ఈ ధ్యాన మండపంలోనే భారత మాత గురించి తన దార్శనికతను పొందారని ప్రజలు మిగతా.. 2లో




## జూన్1న తెలంగాణ ఉద్యమ కవాతు

- గన్ పార్క్ నుంచి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ
- బీఆర్ఎస్ నేత కర్నె ప్రభాకర్ వెల్లడి
- తెలంగాణ చిహ్నాల మార్పు తగదన్న దాసోజు

**హైదరాబాద్,మే29(నమస్తే ఉదయం):** తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన కవాతు గుర్తుకు వచ్చేలా ర్యాలీ జరుపుతామని బీఆర్ఎస్ నేత కర్నె ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ర్యాలీ జూన్ 1వ తేదీన సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ నుంచి ప్రారంభమై తెలంగాణ అమరవీరుల స్థూపం గన్ పార్క్ వద్దకు చేరుకుంటుందని పేర్కొన్నారు. అక్కడ కేసీఆర్ అమరులకు నివాళులు అర్పించిన తర్వాత అక్కడి నుంచి సచివాలయం ముందు ఉన్న తెలంగాణ అమరుల చిహ్నం వరకు చేరుకుంటుందని తెలిపారు. ఈ ర్యాలీలో 1000 మంది కళాకారులతో పాటు తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యమైన అడ్వకేట్లు, డాక్టర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యమంలో పని చేసిన ఉద్యోగులు, మహిళలు అందరూ పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఇదిలావుంటు ప్రజాపాలన అంటే పిల్లలాటగా ఉందా? అని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తానని అధికారం హస్తగతం చేసుకున్న రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌పై అక్కసుతో ప్రజాభ్యుదయానికి మిగతా.. 2లో

## మరోమారు రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్

- చంపేస్తామంటూ వరుస ఫోన్ బెదిరింపులు
- ఫోన్‌కాల్స్‌పై మరోమారు పోలీసులకు ఫిర్యాదు



**హైదరాబాద్,మే29(నమస్తే ఉదయం):** తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మరో సారి టెర్రరిస్టుల నుంచి బెదిరింపులు వచ్చాయి. పాకిస్తాన్ నెంబర్ల నుంచి పదేపదే బెదిరింపులు రావడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అన్ని నెంబర్లు పాకిస్తాన్ నుంచి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఫోన్ నెంబర్‌కు టెర్రరిస్టు ఫోటో కూడా ఉంది. రాజాసింగ్‌కు బెదిరింపులు రావడం ఇదే మొదటిసారి కాదు. ఇప్పటికే అనేక సార్లు వచ్చాయి. రాజాసింగ్‌కు .. ఉగ్రవాదుల నుంచి తరచూ బెదిరింపులు వస్తూంటాయి. గతంలో కూడా ఇలా బెదిరింపులు రావడంతో పోలీసులు ఆరా తీశారు. పాతబస్తీకి చెందిన ఓ యువకుడు గల్ఫ్ దేశాల్లో ఉపాది పొందుతూ అక్కడ నుంచి రాజాసింగ్ కు బెదిరింపు కాల్స్ చేశారని గుర్తించారు. రాజాసింగ్‌కు టెర్రరిస్టుల నుంచి ముప్పు ఉండటంతో గతంలో భద్రత కల్పించారు. ఎమ్మెల్యేగా ఆయనకు భద్రత ఉంటుంది. అయితే ఆయనకు ఉన్న ముప్పు కారణంగా ఇంకా ఎక్కువ భద్రత కల్పించాలని మిగతా.. 2లో

## కేజ్రీవాల్‌కు సుప్రీంలో చుక్కెదురు

- మధ్యంతర బెయిల్ పొడిగింపునకు నో
- 2న యధావిధిగా లొంగిపోవాలని ఆదేశం



**న్యూఢిల్లీ,ఢిల్లీ,మే29(నమస్తే ఉదయం):** ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు సుప్రీంకోర్టు నుంచి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని పిటిషన్ దాఖలు చేయగా దానిని కోర్టు తిరస్కరించింది. కేజీవ్రాల్ దరఖాస్తును స్వీకరించేందుకు కోర్టు రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లే స్వేచ్ఛ కేజీవ్రాల్‌కు ఇచ్చింది. కేజీవ్రాల్ దరఖాస్తు విచారణకు అర్హమైనది కాదు. ఇప్పుడు సీఎం కేజీవ్రాల్ జూన్ 2న లొంగిపోవాల్సి ఉంటుంది. మే 10న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా కేజీవ్రాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. జూన్ 2న తీహార్ జైలులో లొంగిపోవాలని కోరారు. మే 17న పీఎంఎల్ఏ కేసులో అతని అరెస్టు చట్టబద్ధత పై సవాలు చేస్తూ ఈడీపై ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం, సుప్రీం కోర్టులోని మరో బెంచ్ మిగతా.. 2లో

## ఢిల్లీలో భానుడి ఉగ్రరూపం

- ముంగేష్‌పుర్‌లో 52.3 డిగ్రీల సెల్షియస్‌గా ఉష్ణోగ్రతలు



**న్యూఢిల్లీ,మే29 (నమస్తే ఉదయం):** ఈశాన్య భారతదేశంలో భానుడి ఉగ్రరూపం కొనసాగుతోంది. సూర్య తాపానికి దేశ రాజధాని నగరం దిల్లీ వాసులు అల్లాడిపోతున్నారు. దిల్లీలో బుధవారం రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు మిగతా.. 2లో

# కవితపై ఈడి ఛార్జిషీట్‌ను పరిగణించిన కోర్టు

● చార్జిషీట్ నిందితులంతా 3న కోర్టుకు హాజరు కావాల్సిందే

న్యూఢిల్లీ,మే29(నమస్తే ఉదయం): ఎక్సైజ్ పాలసీతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో ఎదురు దెబ్బ తగిలింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. కవితపై దాఖలైన చార్జి షీట్ ను రౌస్ అవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుంది. అలాగే జూన్




3న చార్జిషీట్ లో పేర్కొన్న నిందితులందరూ కోర్టు ఎందటు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. దీంతో వచ్చే నెల 3న కవితను జైలు అధికారులు కోర్టులో ప్రవేశపెటట్టున్నారు. కాగా ఈడీ, సీబీఐ కేర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా తన వద్ద విచారణకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని ఈడీ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఉత్తర్వులను రిజర్వ్ చేశారు. తాజాగా ఇవాళ ఈడీ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మరో వైపు కవిత బెయిల్ పిటిషన్లపై నిన్న ఢిల్లీ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్డు జడ్జి స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వు చేశారు. ఈ క్రమంలో రౌస్ అవెన్యూ కోర్టు మాత్రం ఈడీ దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్ ను పరిగణలోకి తీసుకుని ఇందులో నిందితులుగా ఉన్న వారందరిని విచారణకు పిలవడం హాట్ టాపిక్ గా మారింది.

# నిబంధనల మేరకే అనుమతి

మొదటిపేజీ తరువాయి..

అనుమతి ఇచ్చినట్లు జూపల్లి కృష్ణారావు చెప్పారు. కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ దగ్గరకు ఎటువంటి దరఖాస్తులు రాలేదని ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వ హయాంలోనే నాలుగేళ్ల కిందట కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారంటూ వివరించారు. ప్రొసీజర్ ప్రకారమే బెవరేజెస్ కార్పొరేషన్ నిర్ణయాలు తీసుకుంటుందనీ, కార్పొరేషన్ రోజువారీ కార్యకలాపాలు తన దృష్టికి రావని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.

కొత్త మద్యం బ్రాండ్లకు సంబంధించి తమ వద్దకు ఎలాంటి దరఖాస్తులు రాలేదని గతంలో ఓ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నట్లు జూపల్లి వివరించారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం.. నిర్ణయం తీసుకునే అధికారం బేవరేజెస్ కార్పొరేషన్‌కు ఉందని.. దాని ప్రకారమే అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. డిమాండ్ – సప్లైని బట్టి కొత్త కంపెనీలకు బేవరేజెస్ కంపెనీ అనుమతులు ఇస్తుందని గుర్తించాలని సూచించారు. సోమ్ డిస్టిలరీస్ రెండు దశాబ్దాలుగా.. 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సరఫరా చేస్తోందని.. ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనూ కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారంటూ గుర్తు చేశారు. బేవరేజెస్ కంపెనీకి అనుమతులు ఇవ్వడంపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 2020–21 సంవత్సరంలో 50 లిక్కర్ బ్రాండ్లు, 5 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2021–22లో 75 లిక్కర్, 8 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2022–23లో 122 లిక్కర్ బ్రాండ్లు, 11 బీర్ బ్రాండ్ల కంపెనీలకు, 2023–24లో 41 లిక్కర్ బ్రాండ్లు, 9 బీర్ బ్రాండ్ల కంపెనీలకు గత ప్రభుత్వం అనుమతులిచ్చిందంటూ మంత్రి జూపల్లి తెలిపారు.

## మరోమారు రాజాసింగ్‌కు
# బెదిరింపు కాల్స్

మొదటిపేజీ తరువాయి..

కోరుకుంటున్నారు. కానీ పోలీసులు మాత్రం పెద్దగా పట్టించుకోవం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తనకు ఓ పాత వాహనాన్ని కేటాయించారని.. అది ఎక్కడ పడితే అక్కడ ఆగిపోతుందని.. రాజాసింగ్ చెబుతూ ఉంటారు. ఆ వాహనం వల్ల రోడ్డుపై చతాలా సార్లు నిలిచిపోయి .. నడుచుకుంటూ పోవాల్సి వచ్చిందని కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూ రాజాసింగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తనకు వచ్చిన బెదిరింపు కాల్స్ నెంబర్లను ఆయన ట్విట్ చేశారు. బెదిరింపు కాల్స్ తనకు కొత్త కాదని.. గతంలో ఎన్నో ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఒక బాధ్యతగల పౌరుడిగా తనకు వస్తున్న బెదిరింపు కాల్స్ గురించి పోలీసుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. తాజాగా ఏయే నెంబర్ల నుంచి తనకు ఫోన్లు వస్తున్నాయనే విషయాన్ని రాజాసింగ్ తెలిపారు. బెదిరింపు కాల్స్‌పై ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా ఫలితం లేదని రాజాసింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బెదిరింపు కాల్స్‌పై చర్యలు తీసుకుంటారా.. లేదా అనేది చూడాలన్నారు. ఈరోజు తనకు వరుసగా బెదిరింపు కాల్స్ వచ్చాయని.. పాలస్తీనాకు చెందిన వ్యక్తిగా తెలుస్తోందని రాజాసింగ్ వెల్లడించారు. ధర్మం కోసం నువ్వు పనిచేస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. తన ఫ్యామిలీని కూడా చంపేస్తామని బెదిరించారన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఇలాంటివి ఎన్నో కాల్స్ వచ్చాయన్నారు. వాటిపై.. ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని.. ఆయన ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలన్నారు.

# కేజ్రీవాల్‌కు సుప్రీంలో చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..

కూడా కేజీవ్రాల్ పిటిషన్‌ను విచారించడానికి నిరాకరించింది. సీజేఐ డీవై చంద్రచూడ్‌ను సంప్రదించాలని కోరింది. అరవింద్ కేజీవ్రాల్ అకస్మాత్తుగా ఆరేడు కిలోల బరువు తగ్గినందున అనేక వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్ వ్యవధిని ఏడు రోజులు పొడిగించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. తిరిగి జైలుకు వెళ్లేందుకు కోర్టు నిర్దేశిరచిన జూన్ 2న కాకుండా జూన్ 9న లొంగిపోవాలని కేజీవ్రాల్ మే 26న దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు.

అతని బరువు ఆరేడు కిలోల వరకు తగ్గిందని, అతని కీటోన్ స్థాయి చాలా ఎక్కువగా ఉందని, ఇది తీవ్రమైన కిడ్నీ, గుండె జబ్బులు, క్యాన్సర్‌కు కూడా సూచిక అని పిటిషన్‌లో పేర్కొంది. ముఖ్యమంత్రికి పీఈటీ–సీటీ స్కాన్‌తోపాటు కొన్ని వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. మే 10న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జూన్ 1వ తేదీ వరకు అంటే 21 రోజుల వరకు కేజీవ్రాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దాని ప్రకారం జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. ఎక్సైజ్ పాలసీ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజీవ్రాల్‌ను అరెస్టు చేశారు. జూన్ 2న కేజీవ్రాల్ లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. దీనికి ఒకరోజు ముందుగా ఏడో, చివరి దశ ఓటింగ్ జరగనుంది. ఢిల్లీలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో ఈడీ కేజీవ్రాల్ పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీని నిందితుడిగా చేర్చింది. ఈ కుంభకోణంతో ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్‌కు, పార్టీకి సంబంధం ఉందని ఈడీ కోర్టుకు తెలిపింది. ఈ కుంభకోణంలో ప్రధాన కుట్రదారు అరవింద్ కేజీవ్రాల్ అని, ఇందులో ఇతర ఆప్ నేతలు, ప్రైవేట్ వ్యక్తులు కూడా ఉన్నారని ఈడీ ఆరోపించింది.

# వారణాసిలో దక్షిణాది నేతల మకాం

● మోడీకి అత్యధిక మెజార్టీ కోసం నేతల ప్రచారం
● ప్రచారంలో బండి సంజయ్ తదితరులు

వారణాసి,మే29(నమస్తే ఉదయం): ప్రధానమంత్రి నరేంద్రమోదీ పోటీ చేస్తున్న వారణాశి ఓ మినీ ఇండియా. అక్కడ దక్షిణాది రాష్ట్రాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున ఉంటారు. అక్కడే స్థిరపడి ఓటర్లుగా కూడా మారారు. ప్రచారానికి వెళ్లారు. తెలుగు ఆశ్రమాల పెద్దలతో ఉదయం, సాయంత్రం బైఠక్‌లు నిర్వహించారు. గత డిసెంబర్ నుంచే తెలుగు, తమిళ సంగమం పేరుతో వారణాసిలో బీజేపీ పలు కార్యక్రమాలు నిర్వహించింది. మోదీ స్వయంగా సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్నారు. అక్కడి దక్షిణాది ప్రజలు మొదటి నుంచి బీజేపీకే అనుకూలంగా ఉన్నారు. అయితే ఈ సారి మోదీ మెజార్టపై ఎక్కువ దృష్టి పెట్టారు. గతంలో అరవై ఐదు




వారందరితో మోదీకి వేయించేందుకు దక్షిణాది నుంచి బీజేపీ నేతలు పెద్ద ఎత్తున వారణాశికి వెళ్లారు. వారణాసి నియోజక వర్గంలో 18.50 లక్షల ఓట్లున్నాయి. వీరిలో దక్షిణాది ఓటర్లు కనీసం 3 లక్షల పై చిలుకే ఉంటారు. తెలుగు, తమిళ ఓటర్లు 2 లక్షల దాకా ఉంటారు. కన్నడ, మలయాళీలు లక్ష మంది ఉన్నారని అంచనా. కాశీలోనే దక్షిణాది రాష్ట్రాల నిర్వహణలో కనీసం 200 వరకు ఆశ్రమాలున్నాయి. ఇలా వారణాసిలో దక్షిణాది ఓటర్లు కీలకంగా మారారు. తెలుగు వారి ఓట్లు పూర్తి స్థాయిలో మోదీకే అనుకూలంగా పడేలా తెలుగు రాష్ట్రాల నుంచి బండి సంజయ్, విష్ణువర్ధన్ రెడ్డి సహా పలువురు నేతలు శాతానికిపైగా ఓట్లు మోదీకి వచ్చాయి. ఈ ?సరి 80 శాతం ఓట్లను బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా దక్షిణాది వారి ఓట్లు అత్యధికంగా మోదీకే వచ్చేలా చూడాలని విస్తృతంగా ప్రచారం చేశారు. 50 మంది ఓటర్లకు ముగ్గురు, నలుగురితో కూడిన బృందం చొప్పున పని చేసింది. ఒక్కో బృందం రోజుకు 4 నుంచి 5 సమూహాలతో భేటీలు నిర్వహించింది. ప్రచార గడువు ముగస్తూండటంతో.. అందరూ అయోధ్యను దర్శించుకుని వెనదిరుగుతున్నారు. మోదీ ఈ సారి కనీ వినీ ఎరుగని మెజార్టీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# దశాబ్ది ఉత్సవాలపై ముమ్మర కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

భట్టి విక్రమార్క హాజరయ్యారు. తెలంగాణా గీతం, తెలంగాణ లోగో ఎంపిక పై వారిద్దరూ చర్చించారు. . మరోవైపు.. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో.. గీతం రూపకల్పనపై కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణితో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో



కలిసి ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష చేపట్టారు. సాయంత్రం వరకు పాటకు సంబంధించి పూర్తిస్థాయిలో కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. మరోవైపు.. తెలంగాణ రాజముద్రకు సంబంధించి ఒకట్రెండు రోజుల్లో అధికారికంగా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లోగో, గీతాన్ని ప్రభుత్వం అధికారికంగా విడుదల చేయనుంది. రాజముద్రకు సంబంధించి గతంలో ఉన్న రంగులే ఉండనున్నాయి. కాకపోతే.. గతంలో ఉన్న రాజముద్రకు సంబంధించి అందులో రాచరిక పోకడలు ఉన్నాయని.. తెలంగాణ అనేది ఉద్యమం, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను పొందుపరిచేలా రాజముద్ర ఉంటే బాగుటుందనే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. అందుకు అనుగుణంగా చిహ్నాలను పొందుపరిచే అవకాశం ఉంది. కాగా.. రాష్ట్ర గీతాన్ని రూపొందించేందుకు అందెశ్రీకి బాధ్యతలు అప్పగించగా.. మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణితో కలిసి జయ జయహే తెలంగాణ పాటను అద్భుతంగా తీర్చిదిద్దు తున్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాంచంద్రు నాయక్, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్, ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్, తదితరులు హాజరయ్యారు.

# ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయం

బిజెపిని ఓడించేందుకే కాంగ్రెస్‌తో పొత్తు
మోడీ కొనసాగితే
రష్యాలో పుతిన్ లాగే నియంతృత్వం
మీడియా ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీమే29(నమస్తే ఉదయం): ఈ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ స్పష్టం చేశారు. అందుకే కాంగ్రెస్‌తో జతకట్టామని, ఇది శాశ్వతం కాదని స్పష్టంచేశారు. ప్రస్తుతం దేశంలో నియంత పాలన, గుండాగిరి నడుస్తుంది.. దీనికి చరమ గీతం పాడడం కోసమే కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తు పెట్టుకుందని ఆయన తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీతో ఆప్ పొత్తు శాశ్వతంగా ఉండదని ఈ సందర్భంగా కేజీవ్రాల్ కుండ బద్దలు కొట్టారు. బుధవారం మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కేజీవ్రాల్ మాట్లాడారు. జూన్ 4వ తేదీన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో వెలువడ నున్నాయని.. అందులో ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తుందని కేజీవ్రాల్ ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు ఢిల్లీలోని 7 లోక్‌సభ స్థానాల్లోనే కాంగ్రెస్ పార్టీతో తమ పార్టీ పొత్తు పెట్టుకుందని గుర్తు చేశారు. పక్కనే ఉన్న పంజాబ్‌లో మాత్రం ఆప్, కాంగ్రెస్ పార్టీలు ప్రత్యర్థి పార్టీలుగానే బరిలో నిలిచామని ఆయన వివరించారు. దేశాన్ని రక్షించడం కోసం.. బీజేపీని ఓడించడం కోసమే కాంగ్రెస్, ఆప్‌లు కలిసి ఒక అభ్యర్థిని బరిలో దింపామని కేజీవ్రాల్ స్పష్టం చేశారు. అయితే పంజాబ్‌లో బీజేపీకి మనుగడ లేదన్నారు.

అలాగే ఢిల్లీ మద్యం కేసు.. మనీ లాండరింగ్ వ్యవహారంలో తాను డిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదన్నారు. అయితే తాను సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ మాత్రమే కోరుకుంటుందని కేజీవ్రాల్ పేర్కొన్నారు. ఇక బీజేపీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే మాత్రం దేశంలో ప్రముఖ రాజకీయ నేతలంతా జైళ్లలోకి వెళ్లడం ఖాయమన్నారు. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే



పుతిన్ సారథ్యంలో రష్యాలో పరిస్థితి ఎలా ఉందో.. దాదాపు అదే పరిస్థితి భారత్‌లో వస్తుందన్నారు. రోవైపు తన పార్టీ నేతలు సత్యంద్ర జైన్, మనీష్ సిసోడియాలు బీజేపీలో చేరితే వెంటనే బెయిల్ లభిస్తుందంటూ ఆ పార్టీ నేతల నుంచి సందేశాలు వెళ్లినట్లు తన వద్ద సమాచారం ఉందన్నారు. ఇక సీఎం కేజీవ్రాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ ఘటనపై స్పందించేందుకు కేజీవ్రాల్ నిరాకరించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే మాత్రం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ రాజకీయ జీవితం ముగిసిపోతుందని కేజీవ్రాల్ పునరుద్ఘాటించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే అమిత్ షా ప్రధాని అవుతారని.. అలాగే యూపీ సీఎం పోస్ట్ నుంచి యోగి ఆదిత్యనాథ్ దిగిపోతారంటూ వివిధ వేదికల మీద నుంచి కేజీవ్రాల్ ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే.

# మేడిగడ్డలో కొనసాగుతున్న మరమ్మత్తులు

మహదేవపూర్,మే29(నమస్తే ఉదయం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ లక్ష్మి బరాజ్‌లో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను బుధవారం భారీ నీటిపారుదల శాఖ ఈఈ తిరుపతిరావు పర్యవేక్షించారు. పనుల తీరుపై అధికారులతో చర్చించారు. బరాజ్‌లోని ఏడో బ్లాక్‌లో కుంగిన పియర్ ఖాళీ ప్రదేశాలతో గ్రౌటింగ్ చేసేందుకు ప్రారంభించిన బోర్ హోల్ పనులు, 20, 21 గేట్ కట్టింగ్, బరాజ్ దిగువన వరద ఉధృతితో ఎలాంటి ప్రభావం లేకుండా ఉండేందుకు ఇసుకలో కాపర్ షీట్ ల్స్‌లను యంత్రాల సాయంతో అమర్చుతున్నారు. వరద నీటితో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు బరాజ్ ఎనిమిదో బ్లాక్ వరకు వరద నీటి ప్రవాహం రాకుండా మట్టి కరకట్ట పనులు జరుగుతున్నాయి. బరాజ్ దిగువన సీసీ బ్లాక్ అమర్చుతున్నారు.



అప్‌స్టీమ్, డౌన్ స్టీమ్‌లో వరద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఇసుక, రాళ్లను తొలగిస్తున్నారు.

# జూన్ 1న తెలంగాణ ఉద్యమ కవాతు

మొదటిపేజీ తరువాయి..

సంబంధం లేకుండా ప్రభుత్వ గుర్తులను మార్చి, తెలంగాణ చరిత్ర ఆనవాళ్లను తుడిచివేసే పనిలో పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చరిత్ర మార్చాలని అనుకోవడం రేవంత్ రెడ్డి అవివేకానికి, మూర్ఖత్వానికి, మరుగుజ్జు మనస్తత్వానికి పరాకాష్ట అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ప్రభుత్వ గుర్తులను మార్చడం తుగ్లక్ చర్య అని దాసోజ్ శ్రవణ్ అన్నారు. ఒకవేళ రేపో మాపో భవిష్యత్తులో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోవాల్సి వస్తే.. ఆ తర్వాత వచ్చే ముఖ్య మంత్రి కొత్త లోగో తీసుకురావాలా? అని ప్రశ్నించారు. ఒకవేళ మార్చాల్సిన అవసరమే ఉంటే.. ముందుగా ప్రజలను ఒప్పించి మెప్పించాలని తెలిపారు. అంతేకాని.. సీఎం తన వంది మాగధుల సొంత నిర్ణయం కాకూడదని సూచించారు. అన్ని వర్గాల ప్రజల నిర్ణయం కావాలని.. కనీసం అసెంబ్లీలోనైనా చర్చ జరగాలని అన్నారు. ఏది పడితే అది చేయడానికి ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి రాజు కాదు అని అని కేవలం ప్రధాన సేవకుడు మాత్రమే అని తెలిపారు. ఆ పదవి కూడా శాశ్వతం కాదని చెప్పారు.

# ఢిల్లీలో భానుడి ఉగ్రరూపం

మొదటిపేజీ తరువాయి..

నమోద య్యాయి. దిల్లీలో గతంలో ఎన్నడూలేనంతగా మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ముంగేష్ పుర్‌లో 52.3 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇప్పటివరకు నమోదైన ఉష్ణోగ్రతల్లో ఇదే అత్యధికమని తెలిపారు. మంగళవారం నార్త్ వెస్ట్ దిల్లీ ప్రాంతంలో 49.9 డిగ్రీలుగా నమోదు కాగా.. ఆ మరుసటిరోజే ఉష్ణోగ్రతలు మరింతగా పెరగడంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. ఇదిలాఉండగా.. ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు ఎక్కువగా ఏసీలు వినియోగించడంతో దిల్లీలో విద్యుత్ డిమాండు 8,302 మెగా వాట్‌లకు చేరినట్లు అధికారులు వెల్లడించారు. ఇంత భారీ డిమాండ్ ఉండటం కూడా ఇదే అత్యధికమని పేర్కొన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో 50 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇదిలావుంటే ఢిల్లీలోని మధు విహార్ ప్రాంతంలోని పార్కింగ్ స్థలంలో అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. మంటలు చెలరేగడంతో పార్కింగ్‌లో పార్క్ చేసిన 17 వాహనాలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే తొమ్మిది అగ్నిమాపక శకటాలు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది శ్రమించి గంట వ్యవధిలో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రస్తుతం కేసు దర్యాప్తు చేస్తున్నారు. తూర్పు ఢిల్లీలోని మండవాలి పోలీస్ స్టేషన్ పరిధిలో అగ్ని ప్రమాదం జరిగింది. మంగళవారం రాత్రి 1 గంట ప్రాంతంలో వాహనాల పార్కింగ్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పార్కింగ్‌లో పార్కింగ్ చేసిన వాహనాలు మంటల్లో చిక్కుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటల కారణంగా ఆ ప్రాంతంలో గందరగోళం నెలకొంది. ఘటనపై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అయితే మండు వేసవి కారణంగానే ఇలా జరిగివుంటుందని అనుమానిస్తున్నారు.

## నేటితో ముగియనున్న
# ఎన్నికల ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

విశ్వసిస్తారు. మోడీ కన్యాకుమారి సందర్శనను పురస్కరించుకుని భద్రతను కట్టుదిట్టం చేశారు. రాక్ మెమోరియల్, బోట్ జెట్టీ, హెలిప్యాడ్, ప్రభుత్వ అతిథి గృహం వద్ద భద్రతా ఏర్పాట్లను తిరునల్వేలి రేంజ్ డిఐజి ప్రవేష్ కుమార్, ఎస్‌పి ఇ సుందరవదనం బుధవారం పర్యవేక్షించారు. ప్రధానికి చెందిన ప్రత్యేక భద్రతా బృందం కూడా ధ్యాన మండపం చేరుకుని భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేసింది. హెలికాప్టర్ ల్యాండింగ్ పరీక్షలను కూడా జరి పింది. అంతర్జాతీయ పర్యాటక పటంలో ఉన్న కన్యాకుమారి, చుట్టుపక్కల దాదాపు 2,000 మంది పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను చేపట్టారు.

# ఢిల్లీకి తాగునీటి కష్టాలు

మొదటిపేజీ తరువాయి..

పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎవరైనా నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా విధించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొద్ది రోజులుగా నీటికొరత వేధిస్తుండటంతో ప్రభుత్వం ఈ చర్యలకు ఉపక్రమించింది.నీటి పైపులతో కార్లను కడగడం, వాటర్ ట్యాంకర్లు ఓవర్ ఫ్లో కావడం, వాడుక నీటిని నిర్మాణ, వాణిజ్యపరమైన అవసరాల కోసం వినియోగించడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు మంత్రి అతిషి ఆదేశించారు. ఇందుకోసం ఢిల్లీ వ్యాప్తంగా 200 బృందాలను తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. ఎవరైనా నీటిని వృథా చేస్తే రూ.2000 జరిమానా విధించనున్నట్లు మంత్రి అతిశీ తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి బృందాలను రంగంలోకి దించేలా చర్యలు చేపట్టాలని ఢిల్లీ జల్‌బోర్డు సీఈవోకు రాసిన లేఖలో అతిశీ పేర్కొన్నారు. నిర్మాణ స్థలాలు, వాణిజ్య సంస్థల్లో ఏవైనా అక్రమ నీటి కనెక్షన్లు ఉంటే తొలగించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వ కుట్రతో తాగునీటి కష్టాలు వచ్చాయని ఢిల్లీ పోలింగ్‌కు ముందు మంత్రి అతిషి ఆరోపించారు. హర్యానా సర్కార్‌తో కుట్ర పన్ని తాగునీటి కష్టాలు కేంద్రం రప్పించిందని ఆమె పేర్కొన్నారు. ఇక హర్యానా నుంచి తమకు రావాల్సిన నీటి వాటా కోసం ఆప్ సర్కార్ పోట్లాడుతుందని మంత్రి తాజాగా వెల్లడించారు.

## వికసిత భారత్..
# వికసిత బెంగాల్ కూడా ముఖ్యమే

మొదటిపేజీ తరువాయి..

కల్పించాలనుకుంటోందన్నారు. ఓబీసీ సర్టిఫికెట్లను కోల్‌కతా కోర్టు రద్దు చేసిందని, జూన్ 1న వికసిత్ బెంగాల్‌కు ప్రజల ఓట్లే కీలకమని చెప్పారు. బెంగాల్ ప్రజలకు ఉద్దేశించిన అవకాశాలను చొరబాటుదారుల పరం కానున్నాయని మోదీ హెచ్చరించారు. సీఏఏను టీఎంసీ ఎందుకు టీఎంసీ వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు. చొరబాటుదారులకు ఇక్కడ సుస్థిరస్థానం కల్పించాలనే ఆలోచనే ఇందుకు కారణమని మోదీ వివరించారు.

# సుమారు 1200 మంది ఫోన్లు ట్యాప్

(మొదటి పేజీ తరువాయి)

17 కంప్యూటర్లను వినియోగించామని, 56 మంది ఎస్‌వోటీ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ట్యాపింగ్ ఆపేయాలని ప్రభాకర్‌రావు నుంచి ఆదేశాలు అందినట్లు చెప్పారు. ఆయన రాజీనామా చేసే ముందు రికార్డులన్నీ ధ్వంసం చేయాలని సూచించినట్లు తెలిపారు. రికార్డులు ధ్వంసం చేసి కొత్తవాటిని అమర్చామని పేర్కొన్నారు. ధ్వంసం చేసిన ఆధారాలను నాగోలు, మూసారాంబాగ్ వద్ద మూసీ నదిలో పడేసినట్లు వెల్లడించారు. సీడీఆర్, ఐడీపీఆర్ డేటా మొత్తం కాల్చేసినట్లు పేర్కొన్నారు. ఫార్మాట్ చేసిన ఫోన్లు, పెన్‌డ్రైవ్‌లను బేగంపేట నాలాలో పడేసినట్లు తెలిపారు.

# మేలైన యాజమాన్య పద్ధతులతోనే
# పత్తిలో అధిక దిగుబడులు

## ప్రొఫెసర్ జయశంకర్ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి. రఘురామిరెడ్డి






ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం, డాక్టర్ పి.రఘురామిరెడ్డి

**రాజేంద్రనగర్, మే29(నమస్తే ఉదయం):** రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు సకాలంలో ప్రవేశిస్తాయన్న వాతావరణ శాఖ సూచనలతో రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమవుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్ కు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఇతర ఇన్ పుట్స్ కోసం సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రధానంగా పత్తి పంట సాగు, విత్తనాల ఎంపిక, యాజమాన్య పద్ధతులపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకు పలు సూచనలు చేసింది. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వివిధ పత్తి హైబ్రిడ్ లలో వరి, మినుము, సోయాచిక్కుడు పంటలలో మాదిరిగా ఎక్కువగా వైవిధ్యము లేదని కాబట్టి మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ పి. రఘురామి రెడ్డి రైతాంగానికి సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పత్తి సాగుకు సంబంధించి చేసిన సూచనలు ఈ విధంగా ఉన్నాయి.

- గత సంవత్సరానికి భిన్నంగా వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేయడం జరిగింది. దానికి అనుగుణంగా రైతులు కూడా సమాయత్తం అవుతున్నారు.
- గత సంవత్సరం రాష్ట్రంలో సుమారు 45 లక్షల ఎకరాలలో పత్తి సాగు అయ్యింది.
- ఈ ఏడాది సుమారు 55 లక్షల ఎకరాలలో పత్తి సాగు అవుతుందన్న అంచనాలతో దానికి తగ్గట్టుగా వ్యవసాయ శాఖ విత్తన సరఫరాకు ఏర్పాట్లు చేసింది.
- గతేడాది కోటి 2 లక్షల విత్తన ప్యాకెట్లను రైతులు కొనుగోలు చేశారు.
- ఈ సంవత్సరం ఉన్న డిమాండ్ దృష్ట్యా కోటి 20 లక్షల ప్యాకెట్లను వ్యవసాయ శాఖ రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది.
- అయితే రైతాంగం కొన్నిచోట్ల ఒకటి, రెండు కంపెనీల విత్తనాల కోసం డిమాండ్ చేయడం, కంపెనీల విత్తనం మాత్రమే కావాలని అడుగుతున్నారు. కాని యాజమాన్య పద్ధతులే దిగుబడి కి కారణం అవుతాయన్న వాస్తవాన్ని రైతులు గ్రహించాలి.
- గతంలో కూడా రైతులు ఇలాగే ఒకే రకమైన విత్తనాలు కావాలని కోరితే, మార్కెట్లో అందుబాటులో ఉన్న హైబ్రిడ్‌లపై విశ్వవిద్యాలయం అధ్యయనం చేయడం జరిగింది. దిగుబడులపై అంచనా వేయడం జరిగింది. మార్కెట్ లో అందుబాటులో ఉన్న హైబ్రిడ్ ల దిగుబడులలో పెద్దగా తేడా లేదని గుర్తించారు.
- అంతేకాకుండా, గత రెండు, మూడు సంవత్సరాలలో అధిక సాంద్రత పత్తి సాగుకి ప్రాధాన్యత ఇచ్చాం. రైతు పొలాల్లో కూడా ప్రదర్శన క్షేత్రాలని ఏర్పాటు చేశాం. దీనివల్ల ఎకరాకు 2 1/2 నుంచి 3 క్వింటాళ్ల అధిక దిగుబడి వచ్చిందని పరిశోధనలో తేలింది. మొక్కల సంఖ్య పెంచుతున్నాం. మొక్కకు సరాసరి 10-12 కాయలు ఉన్నప్పుడు ఆశించిన దిగుబడులు సాధిస్తున్నాం.
- సరియైన యాజమాన్య పద్ధతులు పాటించడం వల్లనే ఇది సాధ్యమైంది. ఎరువుల యాజమాన్యం, పోషకాల యాజమాన్యంతో మంచి దిగుబడులను సాధిస్తున్నారు.
- సూక్ష్మ పోషక లోపాలను సరిదిద్దాం. మేలైన చీడపీడల యాజమాన్యం పాటించడం వల్ల పత్తి పంటలలో అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంది.
- రైతులకు అపారమైన అనుభవం ఉంది కాబట్టి హైబ్రిడ్ ల కన్నా యాజమాన్య పద్ధతుల వల్లే అధిక దిగుబడి వస్తుందని గుర్తించాలి.
- అలాగే వర్షాధారంగా పత్తిని ఎవరైతే సాగు చేస్తున్నారో, అటువంటి రైతులు, పెద్ద కాయలు ఉన్న హైబ్రిడ్ ల కన్నా, మధ్యస్థంగా కాయలు వచ్చే హైబ్రిడ్ లనుఎంపిక చేసుకోవడం మంచిది.
- నీటి వసతులు ఉన్నచోట, నల్ల భూములు ఉన్నచోట పెద్ద కాయలు వచ్చే హైబ్రిడ్ లను ఎంపిక చేసుకోవచ్చు.
- స్థూలంగా పత్తి సాగు మొదలుపెట్టే రైతులకు ఇచ్చే సూచన ఏమిటంటే, భూమి తడిసి, 50- 60 మిల్లీ మీటర్ల వర్షపాతం పడిన తర్వాతనే పత్తిని విత్తుకోవాలి.
- ముఖ్యంగా చెలక భూములు, తేలిక భూములు, వర్షాధార భూములలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగు చేయడం వల్ల దిగుబడులు పెంచుకోవచ్చు.
- అలాగే ఎకరాకు 48 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 24 కిలోల పొటాషియం సరియైన మోతాదులో ఎరువుల యాజమాన్యం చేపట్టడం వల్ల పత్తి పంటలో మంచి దిగుబడులు సాధించవచ్చు.
- అవసరం మేరకు పోషకాల పిచికారి (19:19:19 / 13:0:45 / యూరియ) పత్తిలో చేపట్టాలి.




## మోకాళ్ల నొప్పుల మందు కోసం
# కొత్తకోటకు జనాల క్యూ

### సోషల్మీడియాలో పోస్ట్ వైరల్ కావడంతో పెరిగిన రద్దీ
### చెక్ చేయాలని ప్రజల పడిగాపులు
### రద్దీని చూసి ఆపేయించిన వైద్యాధికారులు అయిన తరలివస్తున్న ప్రజలు

**కొత్తకోట,మే29(నమస్తే ఉదయం):** వనపర్తి జిల్లా కొత్తకోటలో మోకాళ్ల నొప్పి తగ్గించే మందు బాగా పని చేస్తుందని ప్రచారం జరగడంతో జనం ఎగబడ్డారు.ఈ విషయం అధికారులకు తెలియడంతో వారు వచ్చి మందుల పంపిణీ ఆపేయించారు.హైదరాబాద్కు చెందిన ఓ వ్యక్తి మూడు రోజుల కింద కొత్తకోట బస్టాండ్సమీపంలో ఉండే నాటు వైద్యుడు రాములు ఇస్తున్న ఆయుర్వేద మందు బాగా పని చేస్తోందని,తనకు తగ్గిందని సోషల్మీడియాలో పోస్టెట్టాడు. ఇది వైరల్కావడంతో ఒక్కసారిగా జనం తాకిడి పెరిగింది.దీంతో రెండు రోజుల నుంచి రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనం వస్తుండడంతో కొత్తకోట బస్టాండ్ఏరియా కిక్కిరిసిపోతోంది.విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సోమవారం మధ్యాహ్నం రాములు దగ్గరకు వెళ్లి మాట్లాడారు.తాను వనమూలికల నుంచి తీసిన మందులనే ఇస్తున్నానని చెప్పగా,ఆ మందు వల్ల దుష్ప్రభావాలు లేవని తేలేదాక మందుల పంపిణీ ఆపెయ్యాలని సూచించారు.దీంతో అప్పటికప్పుడు మందుల పంపిణీ నిలిపివేస్తున్నట్టు బోర్డు పెట్టారు.

డిప్యూటీ డీఎంహెచ్వో శ్రీనివాసులు మాట్లాడుతూ... రాములు తయారు చేస్తున్న మందును ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులకు పంపి చెక్ చేయిస్తామని,వారి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు.పంపిణీ నిలిపివేశారని తెలియని జనాలు తరలివస్తూనే ఉండడంతో మంగళవారం కూడా కొత్తకోట రద్దీగా మారింది.ట్రాఫిక్ పోలీసులు రాములు దగ్గరకు వెళ్లి పోస్ట్ పెట్టిన వ్యక్తి వివరాలు,అడ్రస్,ఫోన్ నంబర్ అడగ్గా తనకు తెలియదని సమాధానమిచ్చాడు.మందుల పంపిణీ ఆపేసినా రూ.1500కు ఒక టోకెన్చొప్పున మంగళవారం ఒక్కరోజే 500కు పైగా టోకెన్లు ఇచ్చినట్టు సమాచారం.




## జిల్లాలో నకిలీ విత్తనాల సరఫరా, క్రయ, విక్రయాల
# నియంత్రణకు ప్రత్యేక చర్యలు : జిల్లా ఎస్పీ రితిరాజ్

### గ్రామాలలో నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేసే వారి పై పటిష్ఠ నిఘా, కఠిన చర్యలు
### నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**గద్వాల్ జిల్లా ప్రతినిధి , మే 29(నమస్తే ఉదయం):** జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా, ఉత్పత్తి, విక్రయాలు జరిపి రైతులను మోసం చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నకిలీ సీడ్స్ అమ్మేవారి పట్ల రైతులు మోసపోకుండ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. బుధవారం ఆరుగాలం కష్టించి పని చేసే రైతులు మోసపోకుండా ఉండేందుకు జిల్లాలో నకిలీ సీడ్స్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ రితి రాజ్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో గతంలో నమోదు అయిన నకిలీ విత్తనాల కేసుల వివరాలను పరిశీలించారు. ఆయా కేసులలో ఉన్న నిందితులపై పోలీస్ అధికారులు నిఘా ఉంచాలని, ప్రస్తుతం వారు ఎక్కడ ఉన్నారు, ఎలా జీవనం కొనసాగిస్తున్నారు వంటి వివరాలు తెలుసు కొని నిఘా ఉంచాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కేసులలో సాక్ష్యాధారాలు సేకరించడం తో పాటు ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్, ఏఓ రిపోర్ట్ పకడ్బందీగా సబ్మిట్ చేసి ఆయా కేసులలో నిందితులకు శిక్షలు పడేందుకు దృష్టి సారించాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రీతిరాజ్ మాటా ్లడుతూ.. వర్ష కాలం సమీపిస్తున్న వేళ గ్రామాలలో రైతులు నకిలీ విత్తనాలతో నష్టపోకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని, ముఖ్యంగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు గ్రామాలలో వి పి ఓల ద్వారా నిఘా పటిష్ఠం చెయ్యాలని ఎస్పీ రీతి రాజ్ అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో నకిలీ విత్తనాలు జిల్లాలోకి రావడం గాని, జిల్లా నుండి బయటకు వెళ్లడం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, విత్తనాలు అమ్మే షాపులులలో నిఘా ఉంచి ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అలాగే రైతులు కూడవిత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలనీ, లూస్ విత్తనాలను కొనవద్దని, గుర్తింపు పొందిన కంపనీ డీలర్ల వద్ద మాత్రమే సీడ్స్‌ను తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఎవరైన తక్కువకు విత్తనాలు వస్తాయంటే కొని మోసపోవద్దు అని ,జర్మినేషన్ టెస్ట్‌లో ఫెయిల్ అయిన విత్తనాలను విక్రయించే అవకాశం ఉందని వాటిని కొని మోసపోవద్దు అని అలాగే ఇతర ప్రాంతాల నుండి గ్రామాల్లోకి వచ్చి నకిలీ లేబుల్‌తో అమ్మే విత్తన ప్యాకెట్స్ లను తీసుకోవద్దని జిల్లా ఎస్పీ రీతి రాజ్ ప్రజలకు సూచించారు.

జిల్లాలో ఎవరైనా నకిలీ సీడ్స్‌ను అమ్మిన, సరఫరా చేసిన, అలాంటి వారికి సహకరించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు అలాంటి వారి పై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించడం తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ రీతి రాజ్ తెలిపారు. అనంతరం అరెస్టు పెండింగ్ కేసుల పై, ఎన్ బి డబ్ల్యు పెండింగ్ కేసులపై సమీక్షించి అధికారులకు తగు సూచనలు చేశారు.

### కొత్త చట్టాల పై శిక్షణ తరగతులను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

జులై నెల నుండి అమల్లోకి రానున్న కొత్త చట్టాలు అయిన భారతీయ సాక్ష్య అధినియం , భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత చట్టాలపై ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అవగాహాన పెంచుకోవాలని జిల్లా ఎస్పీ రీతి రాజ్ పోలీస్ అధికారులకు సూచించారు.

కొత్త చట్టాలపై అవగాహన శిక్షణకు జిల్లా నుండి వెళ్లి వచ్చిన పోలీస్ అధికారులతో ఇతర పోలీస్ అధికరులకు అవగహన కల్పించే శిక్షణ కార్యక్రమాన్ని ఈ రోజు జిల్లా ఎస్పీ రీతి రాజ్ ప్రారంభించారు.


ఈ సందర్భంగా ఎస్పీ రీతిరాజ్ మాట్లాడుతూ... ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష పడే విధంగా చేయడం, బాధితులకు న్యాయం అందించడం పైన ఎక్కువ దృష్టి సారిస్తాయని తెలిపారు. సత్వర న్యాయం అందించడం,న్యాయవ్యవస్థ , న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా 'భాధితులకు న్యాయం అందించడం' పై కేంద్రీకృతం చేయబడ్డాయని తెలిపారు.ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21,2023న పార్లమెంట్ ఆమోదం లభించిందని తెలియజేసారు. బాధితుల హక్కులను పరిరక్షించడం,నేరాల విచారణ మరియు విచారణను సమర్ధవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని ఎస్పీ రీతి రాజ్ తెలిపారు.

క్రిమినల్ చట్టాలు కాలానుగుణంగా నవీకరించబడ్డాయని, క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం , ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి ఎస్పీ రీతి రాజ్ క్లుప్తంగా వివరించారు.తాజా మరియు సవరించిన చట్టాలను అమల్లోకి తీసుకురావడంలో పోలీస్ శాఖ పాత్ర చాలా కీలకమని అన్నారు.కొత్త చట్టాలలో పేర్కొన్న శిక్షలు,నిబంధనల పట్ల జిల్లా పోలీస్ శాఖలో పనిచేసిన అధికారులు, సిబ్బంది అందరికీ ఈ చట్టాల పట్ల శిక్షణ పొందిన అధికారులతో జిల్లా వ్యాప్తంగా దశల వారీగా శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. క్రమశిక్షణతో ఈ శిక్షణా తరగతులను పూర్తిచేసుకుని చట్టాల పైన పూర్తి అవగాహన కలిగియుండాలని ఎస్పీ రీతి రాజ్ సూచించారు.

ఈ సమీక్షలో డి.ఎస్పీ సత్యనారాయణ, గద్వాల్ ఆలంపూర్, శాంతి నగర్ సి. ఐ లు బీమ్ కుమార్, రవి బాబు, రత్నం, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ, డీసీ ఆర్బీ ఎస్సై లు పాల్గొన్నారు.



శ్రీ వెంకటేశ్వర స్వామీ కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు



శ్రీ దేవీ భూదేవి సమేత కల్యాణ మహోత్సవానికి ముస్తాబైన ఏడు కొండల స్వామీ

# అంగరంగవైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామీ కల్యాణ మహోత్సవం

**రాజేంద్ర నగర్, మే29(నమస్తే ఉదయం):** కాటేదాన్ శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవస్థానం 7వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారి కల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీ వెంకటేశ్వర స్వామీ జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఉదయం ఆరు గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు . సాయంత్రం 5:30 గంటలకు శ్రీనివాసుడి కళ్యాణం మహోత్సవ వేడుకలను నిర్వహించారు. వందల సంఖ్యలో భక్తులు కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు . శ్రీ భూదేవి సమేత కల్యాణ మహోత్సవానికి ఏడుకొండల స్వామీ ని అందంగా ముస్తాబు చేసిన అనంతరం కళ్యాణ వేడుకలు జరిగాయి. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణం అనంతరం స్థానిక భక్తులు ఊర్మిళ - అమ్రేష్ పాల్, సీతా మహాలక్ష్మి - కేజీఆర్ ఆంజనేయులు , శిరంగి పావని - శిరంగి బుచ్చయ్య గుప్తా, అల్లంపల్లి స్వప్న - రమేష్ గుప్తా, గోలమూరి పద్మ - లక్ష్మీనారాయణ రెడ్డి, సంపత్ రెడ్డి , లక్ష్మీ - వెంకటేష్, పున్న అనిత - పున్న సోమయ్య, మునగపాటి రేణుక - వెంకటేష్, పులిజాల అనిత - పులిజాల వివేకనంద , మెడికల్ శ్రీనివాస్ దంపతులు, శ్రీ వెంకటేశ్వర భక్త సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమము నిర్వహించారు. వేలాది మంది భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామీ కళ్యాణ మహోత్సవం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు.



పంచామృత అభిషేకాలు అందుకున్న స్వామీ వారు

# వైభవంగా వెంకటగిరి స్వామి కళ్యాణం

**కొత్త కోట,మే39(నమస్తే ఉదయం):** కొత్తకోట పట్టణ సమీపంలో వెంకటగిరి క్షేత్రం నందు వెలిసిన శ్రీ భూలక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభోగంగా నిర్వహించారు. అమ్మవారికి మంత్రోచ్చరణల మధ్య మేళ తాళాలతో స్వామివారి కళ్యాణం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. శోభయమానంగా అలంకరించి కళ్యాణ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవంలో జిలకర బెల్లం తదితర పూజలు అనంతరం అమ్మవారికి మంగళసూత్రధారణ జరిపించారు. స్వామి వారి జన్మ నక్షత్రం శ్రావణ నక్షత్రం రోజున వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తి విగ్రహాలను ఆలయం అర్చకులు పట్టు వస్త్రాలతో అలంకరణ చేసి కళ్యాణ మండపంలో అర్చకుల వేద మంత్రాలతో కళ్యాణం వైభవంగా నిర్వహించారు. సింగరా ఆచార్యులు, కిట్టు స్వామి, అమిత్ స్వాములు స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ గర్భగుడి నుండి ఉత్సవ మూర్తి విగ్రహాలని కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చి కళ్యాణం నిర్వహించిన తర్వాత పల్లకిలో కూర్చోబెట్టి పూజలు చేసి వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి భక్తులు పల్లకి సేవతో గోవింద నామస్మరణల మధ్య భుజాలపై పల్లకిని మోస్తూ ఆలయం చుట్టూ భక్తులు పెద్ద సంఖ్యలో ప్రత్యక్షణాలు చేస్తూ పల్లకి సేవలు వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు బలిజేపల్లి శ్రీనివాసులు శెట్టి, సంద వెంకటేష్, హైదరాబాద్ వాస్తవాలు వేణుగోపాల్. పాండురంగం, తదితరుల కుటుంబాలు కళ్యాణంలో పాల్గొన్నారు.





# బాల్యంలో ఇష్టమైన అంశాలపై తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలి

- జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి

## జలమండలి ఉద్యోగి కుమారుడకి ఇంటర్నేషనల్ కరాటేలో గోల్డ్ మెడల్

హైదరాబాద్, మే 29(నమస్తే ఉదయం): బాల్యంలో పిల్లలకు ఇష్టమైన అంశాలను తల్లి దండ్రులు ప్రోత్సహించి ఆ రంగంలో రాణించే విధంగా అండగా ఉండాలని జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి అన్నారు. జలమండలి ఉద్యోగి కుమారుడు అంతర్జాతీయ కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించాడు. డివిజన్ – 8 లో టీజీ–2 గా పనిచేస్తున్న పురాన్ సింగ్ కుమారుడు శంశాక్ సింగ్.. మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ –2024 పోటీల్లో విజేతగా నిలిచి బంగారు పతకం సాధించాడు. శశాంక్ ను జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.


కరాటేలో ప్రతిభ చాటిన బాలుడని సన్మానించి అభినందిస్తున్న జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి, చిత్రంలో జలమండలి రెవెన్యూ డైరెక్టర్ వి ఎల్ ప్రవీణ్ కుమార్

అంతర్జాతీయ కరాటే పోటీల్లో 27 దేశాల నుంచి పిల్లలు పోటీ పడగా.. మన దేశం తరపున శశాంక్ గోల్డ్ మెడల్ సాధించాడు. దీనికంటే ముందు డిసెంబరులో గోవాలో జరిగిన ఆల్ ఇండియా పోటీల్లోనూ పసిడి గెలుచుకున్నాడు.

శశాంక్ ప్రస్తుతం సంగారెడ్డిలోని లిటిల్ బర్డ్స్ స్కూల్ లో చదువుతున్నాడు. మూడేళ్ల నుంచి బాల్ పతి నటరాజన్ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ పొందుతున్నాడు.

శశాంక్ సింగ్‌కు ఇప్పుడు ఎనిమిదేళ్లు అని.. అయిదేళ్ల నుంచి శిక్షణ ఇస్తున్నట్లు తండ్రి పురాన్ సింగ్ తెలిపారు.

# బీర్ల కొరత పేరుతో మరో దోపిడీకి తెరతీశారు

- ◆ కొత్త బ్రాండ్లకు అనుమతి ఎలా మంజూరు చేశారు?
- ◆ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్

హైదరాబాద్,(నమస్తే ఉదయం): బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్ ఎన్.వి.సుభాష్ మాట్లాడా రు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ మార్గం ఎంచుకుంది. రాష్ట్రంలో బీర్ల కొరత సృష్టించి, 5 కొత్త బ్రాండ్లను తీసుకొచ్చింది. కొత్త బ్రాండ్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ద్వారా రూ.42 వేల కోట్ల ఆదాయం గడిరచింది. దాంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్త ఆశ పుట్టుకొచ్చింది.



### దీని వెనుక ఎవరు ఉన్నారు...

సోం డిస్టిలరీస్ అండ్ బ్రూవరీస్ లిమిటెడ్ అనే కంపెనీ తన బ్రాండ్ బీర్లను అమ్ము కునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఇది కాంగ్రెస్ మధ్యప్ర దేశ్‌కు చెందిన పెద్ద నాయకుడిదని తెలుస్తోంది. ఈ కొత్త బ్రాండ్ల ఎంట్రీ వ్యవహా రంలో ఇంకెవరెవరు ఉన్నారో అనే విషయంపై అనేక అనుమానాలు ఉన్నాయి. మధ్యప్రదేశ్‌కు చెందిన సోం డిస్టిలరీస్‌ను బ్యాక్ డోర్ ఎంట్రీగా తీసుకొచ్చింది. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల ఫండిరగ్‌లో ఈ సంస్థ గురుదక్షణ కింద కీలకంగా వ్యవ హరించినట్లు ఆరోపణలున్నాయి. ఢిల్లీ పెద్దల సూచనల మేరకు కొత్త మద్యం బ్రాండ్లను తీసుకొచ్చి లిక్కర్ మీద ఆదాయం సమకూర్చుకోవడానికి ప్రయత్ని స్తోంది. మద్యం బ్రాండ్ కోసం మాకెవరూ దరఖాస్తు చేసుకోలేదంటూ మే 21న మంత్రి జూపల్లి ప్రకటించారు. కానీ, 5 కొత్త బ్రాండ్లకు ప్రభుత్వం అనుమతులు ఎలా మంజూరు చేసింది? అని ప్రశ్నించారు.

### రైతు సమస్యలను గాలికొదిలారు

పత్తి విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తే దుర్మార్గంగా పోలీసులు దాడికి పాల్పడ్డారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడమే కాక రైతుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. వ్యవసాయ రంగం పట్ల రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. 100 రోజుల్లోనే వందలాది మంది రైతులు మరణించారు. కొందరు కరెంటు షాకులతో, మరికొం దరు ఆత్మహత్య చేసుకోవటం బాధాకరం. రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ గారిని తెలంగాణ అవతరణ దినోత్సవాలకు ఆహ్వానించే ఉత్సుకతతో ఉన్నారు. ఏ హోదాలో ఆహ్వానిస్తున్నారనే దానిపై కాంగ్రెస్ నాయకుల నుంచి సమాధానం లేదు. బోగస్ మాటలు చెబుతూ శ్వేతపత్రాలు విడుదల చేస్తూ ఆరు హామీలకు పంగనామం పెట్టి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డికి రెండే తెలుసునని, గాలి మోటార్లలో తిరుగుతూ గాలి మాటలు చెప్పి రైతులను, ప్రజలను గాలి కొదిలేయడం మొదటిదని, లిక్కర్ ద్వారా వచ్చిన ఆదాయం, కాంట్రాక్టర్లు, వ్యాపా రుల దగ్గర వేలకోట్లు ఆర్ ట్యాక్స్ వసూలు చేసి ఢిల్లీకి కప్పం కట్టడం రెండోదని ఎద్దేవా చేశారు.

# గంజాయి, మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మునిసిని వెంకటేశ్వర్లు

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 29(నమస్తే ఉదయం): జోగులాంబ గద్వాల జిల్లాను గంజాయి, మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మునిసిని వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఐ డి ఓ సి లోని తన ఛాంబర్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలనకు నార్కోటెక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లాలో నిషేధించ బడిన మత్తు పదార్థాల సరఫరా లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద డ్రగ్స్ ను విక్రయించకుండా పూర్తి నిఘా పెట్టాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే నష్టాలపై జూన్ చివరి వారంలో ప్రతి మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మత్తు పదార్థాలను ప్రజలు వినియోగించకుండా, యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఆర్.డి. ఓ రామ్ చందర్, డి. ఎస్. పి సత్య నారాయణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్, డీ. డబ్ల్యు. ఓ సుధారాణి, ఎఫ్.ఆర్.ఓ దేవరాజు, డి.సి.పి.ఓ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండే విధంగా అధికారులు పనిచేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 29(నమస్తే ఉదయం): వర్షాకాలం ప్రారంభమవుతున్నందున రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు అందు బాటులో ఉంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలేరైతులకు వర్షాకాలంలో అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగిందని, 650 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందు బాటులో ఉన్నట్లు తెలియజేశారు. ఇప్పటివరకు 381.9 క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేశామన్నారు. 91.8 క్వింటాళ్ల జీలుగా అందుబాటులో e nm h gf ఉన్నాయని, ఇంకా 268.1 క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేస్తున్నమన్నారు. అదేవిధంగా రైతులకు కావాల్సిన పచ్చి రొట్టె ఎరువులు అందుబాటులో ఉంచామని రైతులెవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పత్తి రైతులు బీటీ –2 హైబ్రిడ్ విత్తనాలు ఒకే విధంగా పనిచేస్తాయని, ఒకే రకమైన కంపెనీ విత్తనాలు కాకుండా అందుబాటులో ఉన్న ఏ రకమైన కంపెనీ విత్తనాలైనా కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయవద్దని, ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ఖాళీ ప్యాకెట్లు, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.


అధికారులకు సూచనలు చేస్తున్న గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎస్ సంతోష్

# ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఎన్‌బీపీజీఆర్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం

రాజేంద్ర నగర్, మే29(నమస్తే ఉదయం): భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి పరిధిలోని నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రిసోర్సెస్ బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. క్రాప్ ఇంప్రూవ్మెంట్ కార్యక్రమాలలో ప్లాంట్ జెనెటిక్ వనరుల వినియోగం ప్రధాన లక్ష్యంగా ఈ అవగాహన ఒప్పందం కుదిరింది. అలాగే పరిశోధన, విద్యా కార్యక్రమాలలోనూ ఇరు సంస్థలు కలిసి పని చేయాలని నిర్ణయించాయి. దీనివల్ల పీజీ, పీహెచ్ డీ విద్యార్థులకు పరిశోధనలో ఎంతో ఉపయోగం ఉండనుంది.

అలాగే ఇరు సంస్థల శాస్త్రవేత్తలు కలసి పరిశోధనలు చేయడానికి ఇది దోహదం చేయనుంది. రాజేంద్రనగర్ లోని ఎన్ బీ పీ జీ ఆర్ లో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంస్థ డైరెక్టర్ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్, వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామిరెడ్డి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు డాక్టర్ అనిత, డాక్టర్ జమునారాణి, ఎన్ బీ పీ జీ ఆర్ సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ వి. సిలియా చలం, డాక్టర్ అనిత కోడూరు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన ఒప్పందం పత్రాలను మార్చుకుంటున్న అధికారులు



# ముమ్మరంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లు

- ◆ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న పనులు
- ◆ ట్యాంక్‌బండ్‌పై స్టాల్స్, ప్రదర్శనలకు వేదికల తయారు

హైదరాబాద్,(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, యూరా ప్రముఖులు హాజరయ్యే ఈ ఆవిర్భావ వేడుకల నిర్వహణకు సికిందరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ శాఖలు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నాయి. జూల్కె 2న ఉదయం ముఖ్యమంత్రి గన్ పార్క్‌లో అమరవీరుల స్థూపానికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించిన అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో పలు కార్యక్రమాలలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. పాల్గొనేందుకు వచ్చే వారి కోసం దాదాపు 20 వేల మంది పట్టే భారీ షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. వేసవి ఉండడంతో హాజరయ్యే ప్రజలకు, ప్రముఖులకు ఏ మాత్రం ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు. తాగునీటి సౌకర్యాలు, టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎల్ఈడీ స్క్రీన్‌లు, కార్యక్రమం ల్కెవ్ ప్రసారానికి ఏర్పాట్లు చేశారు.









### ట్యాంక్‌బండ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు

జూన్ 2న సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కార్ని వాల్, బాణసంచా లేజర్ షో, ఫుడ్, గేమింగ్ స్టాళ్లను ఏర్పాటు చేశారు. ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యమంత్రి, మంత్రు లు, ఇతర ప్రముఖులు హాజరవుతారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పలు సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు ఉంటాయి. ప్రధాన స్టేజీపై పలు శాస్త్రీయ, జానపద, దక్కనీ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. తెలం గాణ రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ'పై జాతీయ జెండాలతో మార్చ్ ఫాస్ట్ ఉంటుంది.

### మిరుమిట్లు గొలిపే ఫైర్ వర్క్స్ ప్రదర్శన

ట్యాంక్‌బండ్‌పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ స్టాళ్లలో రాష్ట్రంలోని హస్త కళలు, స్వయం సహాయక బృందాలు తయారు చేసే వస్తువులు, చేనేత ఉత్పత్తులు, నగరంలోని పలు ప్రముఖ హోటళ్ల స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. చిన్న పిల్లలకు గేమింగ్ షోలు ఏర్పాటు చేశారు.

**Printed and Published M. DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist, Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. "RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.